Registered No. HSE-49/2016

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PUBLISHED BY AUTHORITY

PART I EXTRAORDINARY

No.93 AMARAVATI, FRIDAY, FEBRUARY 19, 2021 G.737

# NOTIFICATIONS BY GOVERNMENT

--x--

## CONSUMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLES DEPARTMENT (CS.I)

GUIDELINES FOR SALE OF BIODIESEL FOR BLENDING WITH HIGH SPEED DIESEL FOR TRANSPORTATION PURPOSES IN ANDHRA PRADESH STATE - 2021.

***[G.O.Ms. No. 4, Consumer Affairs, Food and Civil Supplies (CS.I), 8th February, 2021.]***

## NOTIFICATION

Government of India has framed guidelines “for sale of Biodiesel for blending with High Speed Diesel for transportation purpose -2019” vide GOI notification F.No.P – 13039 (18)/1/2018 – CC(P-26825) on 30th April, 2019.

In pursuance of the above, read with clause (x) and (xii) of above said guidelines, the Government of Andhra Pradesh hereby notifies the following guidelines for sale of Biodiesel for blending with high speed diesel for transportation purpose.

**1.** These guidelines may be called the **“Guidelines for sale of Biodiesel for blending with High Speed Diesel for transportation purposes in Andhra Pradesh State – 2021.”**

(a) These guidelines shall extend to the whole of the State of Andhra Pradesh.

(b) These guidelines shall come into force from the date of their publication in the Gazette and remain in force until further orders issued by Central/State Government.

**2. Registration certificate to permit to conduct business in Bio-Diesel :-**

(a) Application for Registration Certificate to permit manufacture, supply, sale / storage for sale of Bio-Diesel (B-100) and retail sale of Biodiesel (B–100) through an outlet exclusively for retail selling of Biodiesel shall be made to the Collector (CS) / Joint Collector.

(b) Collector (CS) / Joint Collector of the district, where the Manufacturing unit / Supply point / Storage point and / or Retail Outlet exclusively for retail selling of Biodiesel (B–100) is to be set up shall issue Registration Certificate to conduct business in Bio-Diesel (B–100).

**(A) Form of application:-**

(a). Application for Registration Certificate for storage for retail sale / retail sale of Biodiesel (B-100) exclusively for retail selling of Biodiesel (B–100) shall be made in the appended Form – I to the Collector(CS) of the district concerned, where the Retail Outlet is to be set up.

(b). The Biodiesel manufacturers / suppliers / sellers (Other than retailers) shall submit application in the appended Form – II to the Collector(CS) concerned for Production / Manufacture / Supply / Sale / Storage for sale (other than retail sale) of Bio-diesel in the district.

**(B) Form of Registration Certificate for retail selling of Bio-diesel** :-

(a) Collector (CS) / Joint Collector shall grant Registration Certificate in the appended Form-III exclusively for retail sale / storage for retail sale of Biodiesel (B–100) only and not for any mixture thereof of whatever percentage.

(b) Registration Certificate for setting up the retail outlet for sale of biodiesel shall be subject to the Registration / Approvals / No Objection Certificates **as per Annexure** from the respective Central / State / local Government / Authorities in which the retail outlet is located and other concerned authorities mentioned therein.

(c) This Registration Certificate shall be displayed prominently at the place of business of Biodiesel Retail outlet.

(d) Biodiesel to be sold in pursuance of aforesaid permission should be indigenously produced and not imported.

(e) Renewal of Registration Certificate shall not be required.

(f) The holder of Registration Certificate shall not contravene the provisions of these guidelines.

**(C) Form of Registration to the biodiesel manufacturers, suppliers and sellers:-**

(a) Collector(CS) shall issue Registration Certificate in the form – IV to the Bio-diesel manufacturers, suppliers and sellers (Other than retailers) for supply of bio-diesel to the Retail Outlets for retail selling of Bio-Diesel in the district. .

(b) Registration Certificate for Production / Manufacture / Supply / Sale / Storage for sale (other than retail sale) of Bio-diesel shall be subject to the Registration / Approvals / No Objection Certificates **as per Annexure** from the respective Central / State / local Government / Authorities and other concerned authorities mentioned therein.

(c)This Registration Certificate shall be displayed prominently at the place of business of Biodiesel .

(d) Biodiesel to be sold in pursuance of aforesaid permission should be indigenously produced and not imported.

(e) Renewal of Registration Certificate shall not be required.

(f) The holder of Registration Certificate shall not contravene the provisions of these guidelines.

**(D) Fee:-**

The Bio-diesel manufacturers / suppliers / sellers and Proprietors / Owners of the Bio – diesel retail outlets shall pay fee equivalent to Form – B license under the Andhra Pradesh Petroleum Products (Licensing & Regulation of Supplies) Order, 1980 on par with dealers in Motor Spirit & High Speed Diesel to Register with collector (CS) and for obtaining Registration Certificate from the Collector(CS).

**3. Notice Board:-**

(a) Separate boards in English / Telugu shall be prominently displayed at the biodiesel retail outlet. Percentage of Biodiesel allowed to be blended with diesel in the customer's automobile tank shall be indicated in the Notice Board. There shall be clear warning displayed at the biodiesel retail outlet (on the above notice board) that "**use of biodiesel with percentage exceeding the prescribed percentage can cause damage to the engine**".

(b) Working hours, supplier name and address, mobile number and details of quality of Bio Diesel, Opening Balance, Receipts, Sales & Closing Balances along with name and mobile numbers of District Supply Officer, Assistant Supply Officer of Civil Supplies Department, Tahsildar of Revenue department and District Inspector Legal Metrology department shall be depicted on the Notice Board.

**4. Sampling:-**

Biodiesel retail outlet owner / operator shall retain samples of at least last three supplies received by them from their suppliers for inspection and / or testing by any authority authorized for the purpose, as above.

**5. Maintenance of records:-**

(a) The biodiesel retail outlet owner / operator shall maintain permanent record of each and every sale of biodiesel made by it in a register .The Retail Outlet operator may

also maintain computerized records which would be updated as and when transaction completed and be made available for inspection at all times.

(b) Bill (in duplicate) shall be issued for each sale, clearly showing vehicle number and customer name / contact number giving details of quantity sold, rate charged and date and time of sale. (One copy for customer and one for Retail Outlet record.).

**6. Inspections:-**

The following authorities are empowered to carry out inspections of the retail outlets selling Biodiesel to ensure that the biodiesel is being made available to the customer in the right quality and quantity and is not being sold as a standalone fuel for transportation purposes:

(a). All Officers not below the rank of Assistant Supply Officer of Civil Supplies Department / Tahsildar of Revenue department in the State of Andhra Pradesh

(b). All the Officers of Vigilance and Enforcement, General Administration Department not below the rank of Deputy Superintendent of Police in the State of Andhra Pradesh.

(c). Officers of Legal Metrology Department not below the rank of District Inspector, Legal Metrology in the State of Andhra Pradesh.

(d). Any Officers of PSU Oil Company not below the rank of Sales Officer operating in the State of Andhra Pradesh.

(e). Any other Gazetted Officer of Civil Supplies Department / Revenue Department authorized by the Commissioner of Civil Supplies / Collectors(CS) specifically for the purpose.

**7. Norms for pumps selling Biodiesel:-**

(a) All volume and safety distance norms applicable for Class B Petroleum Products shall be applicable for pumps selling Biodiesel as it is meant for blending with High Speed Diesel which is a Class B Petroleum Product.

(b) Mobile laboratories of Oil Industry also have the jurisdiction to cover retail outlets selling Biodiesel, manufacturing plants, storage and distribution network of Biodiesel.

**8. Contravention of Conditions of Registration Certificate Provisions of these guidelines:-**

(a) The Collector (CS) may suspend / cancel the Registration Certificate granted under these guidelines for the contravention of these guidelines and conditions of Registration Certificate, after providing opportunity to the owner of Retail Outlet and holder of Registration Certificate.

(b) Pending action above, the Collector (CS) may order interim suspension of Registration Certificate.

(c) The Collector (CS) shall also proceed with administrative action on the analogy of the Marketing Discipline Guidelines (MDG) of PSU Oil Companies for retails Outlets selling MS (Petrol) and HSD (High Speed Diesel) .

**9. Appeal:-**

(a) Any person aggrieved by orders of Collector (CS) issued in guideline number (7) above or rejecting the request to grant Registration Certificate may prefer appeal within 30 days from the date of receipt of the order by him/her to the Commissioner of Civil Supplies.

(b) The Appellate Authority shall dispose the appeal as early as possible not more than 3 months from the date of filing of appeal, giving reasonable opportunity to the applicant. The Appellate Authority shall pass such order as he/she may think fit, conforming, modifying, annulling the orders appealed.

(c) Pending disposal of appeal, the Appellate Authority may direct that the orders against which an appeal preferred shall not take effect till disposal of appeal filed.

**KONA SASIDHAR,**
*Ex-Offiicio Secretary to Government.*

**Annexure : Registration / Approvals / NOCs required:-**

1. District Magistrate / District Commissioner on similar lines as is being done for Retail Outlets of Public Sector Oil Marketing Companies.

2. Petroleum and Explosives Safety Organization (PESO) license, as required

3. National / State High way Authorities

4. Weights and Measures Department of respective State / UT

5. Land use certificate of commercial land from District Administration

6. GST Registration

7. Fire Department

8. Shops and Establishments Act

9. Environmental Clearance from the Pollution Control Board of the respective State / UT

**Form – I**

**Guidelines No. 2 (A) (a)**

**"Guidelines for sale of Biodiesel for blending with High Speed Diesel for transportation purposes in Andhra Pradesh State – 2021"**

**APPLICATION FOR GRANT REGISTRATION CERTIFICATE TO THE RETAILERS FOR PURCHASE / SALE / STORAGE FOR SALE OF BIO DIESEL (B-100) (Exclusively for retail sale)**

1. Applicant's Name:

2. Applicant's profession:

3. Applicant's residence address:

4. Address of business:

number of the house:

mohalla: town or village,

police station and district:

5. Quantity of Bio Diesel likely to be handled during the current year:

6. Income-Tax paid in the two years preceding the year of application (to be indicated separately):

(i)

(ii)

7. I have carefully read the conditions of the Registration Certificate in Form – III and I agree to abide by them.

8. (a) I have not previously applied for such Registration Certificate in this district.

(b) I have applied for such Registration Certificate in this district for bio diesel and was not granted on ____________________.

9. Challan No. and Date :

10. Name and Address of the Supplier of Bio - Diesel :

11. Copy of permission /Approval obtained by the Supplier/Manufacturer.

PLACE:

DATE:

SIGNATURE OF THE APPLICANT.

## FORM – " II "

### Guidelines No. 2. (A) (b)

**"**Guidelines for sale of Biodiesel for blending with High Speed Diesel for transportation purposes in Andhra Pradesh State – 2021".

### APPLICATION FOR REGISTRATION OF MANUFACTURERS / SUPPLIERS / SELLERS (Other than Retailers) TO BUSINESS IN BIO – DIESEL

1. Applicant's name and address :

2. Present occupation :

3. Address at which the business is to be set up:

(H.No., Mohalla Town / Village, Mandal)

4. Details of manufacturing units /storage points of Bio – diesel:

5. How long has the applicant been in business of Bio Diesel:

6. Quantity of Bio Diesel handled annually during the last 3 years:

7. Quantity of Bio Diesel likely to be handled during the current year:

8. Income-Tax paid in the two years preceding the year of application (to be indicated separately):

(i)

(ii)

9. Quantity of Bio Diesel in the possession of the applicant on the date of application:

10. I declare the quantities of Bio Diesel specified above are in my possession this day and are held at the places noted against them.

11. I have carefully read the conditions of the Registration Certificate given in Form `IV'' and I agree to abide by them.

12. (a) I have not previously applied for such Registration Certificate in this district.

(b) I have applied for such Registration Certificate in this district for bio diesel and was not granted on ____________________.

13. Copies of Permission & approval granted by Central /State Governments /Local

bodies to conduct business in Biodiesel are enclosed.

14. Challan No. & Date

I have carefully read the conditions of the Registration Certificate given in Form - IV appended to this order and I agree to abide by them.

PLACE:

DATE:

SIGNATURE OF THE APPLICANT.

## FORM III

### Guidelines No. 2 (B)

"Guidelines for sale of Biodiesel for blending with High Speed Diesel for transportation purposes in Andhra Pradesh State – 2021".

### CERTIFICATE OF REGISTRATION FOR EXCULIVELY FOR RETAIL SALE OF BIO-DIESEL (B-100)

R.C. No.

1. Subject to terms and conditions mentioned in this Registration Certificate Sri/Smt./M/s.______________ S/o. _______________ R/o ____________ is/are hereby authorized to set up a retail outlet holder of the Retail Sale of Bio Diesel outlet.

2. (a) The Registration Certificate shall carry on the aforesaid business at the following place. - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(b) Bio-Diesel in which the aforesaid business is to be carried on shall not be stored at any place other than any of the godowns or places mentioned below:

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

3. (i) This holder of Registration Certificate shall, except when specially exempted by the Government, maintain a register of daily accounts of the Bio Diesel showing correctly:

(a) the opening stocks on each day.

(b) the quantities received on each day, showing the places from which and the source from which received.

(c) the quantities sold during each day.

(d) the closing stocks on each day.

(ii) The holder of Registration Certificate shall keep in the business premises mentioned in conditions 2, all the records and books relating to the transactions of purchase, sale or storage so as to make them readily available to the Inspecting Officers to inspect.

(iii) The holder of Registration Certificate shall retain a copy of the indent sent by him to the Manufacturers / Suppliers / Sellers for supply of Bio-Diesel, for a period of 3 years as from the date of indent. The dealer or the authorised agent on his behalf shall sign on the invoice of the supplier in token of receipt of the product.

(iv) The holder of Registration Certificate shall sell Bio-diesel (B–100) only and not for any mixture thereof of whatever percentage.

(v) The Registration Certificate holder submit Registration / Approvals / No Objection Certificates as per **Annexure** from the respective Central / State / UT / local Government / Authorities in which the retail outlet is located and other concerned authorities mentioned therein.

4. The Registration Certificate shall be displayed prominently at the point of sale of Biodiesel.

5. Biodiesel to be sold in pursuance of aforesaid Registration Certificate shall be indigenously produced and not imported.

6. Separate boards in English & Telugu shall be prominently displayed at the biodiesel retail outlet displaying the percentage of Biodiesel allowed to be blended with diesel in the customer's automobile tank.

7. Also, there should be clear warning displayed at the biodiesel retail outlet (with above board) that usage of biodiesel with percentage exceeding the prescribed percentage can cause damage to the engine.

8. The Registration Certificate holder shall maintain the material balance along with supplier details.

9. The biodiesel retail outlet owner / operator shall make available the same at the retail outlet at all times for inspection by any authority authorized for the purpose either by the concerned State / UT Government and / or Central Government.

10. Retain samples at least last three supplies received by them from their suppliers for inspection and / or testing by any authority authorized for the purpose, as above.

11. The Registration Certificate holder shall maintain a permanent record of each and every sale of biodiesel made by it in a register which would be updated on a daily basis and be available for inspection at all times. Issuing of bill (in duplicate) for each sale, clearly showing vehicle number and customer name / contact number giving details of quantity sold, rate charged and date and time of sale would be mandatory. (One copy for customer and one for Retail Outlet record.)

12. This shall only Biodiesel conforming to BIS Standards and not mixture of Biodiesel and Diesel or only Diesel,

13. This Registration Certificate shall not be transferred to any other person or by the person to whom it is issued and in case of change in the ownership by transfer, lease or otherwise, a fresh Registration Certificate shall be applicable by the person who has acquired such ownership.

PLACE:

DATE:

Signature of the Officer issuing the Registration Certificate.

## FORM `IV'

### Guidelines No. 2 (C)

"Guidelines for sale of Biodiesel for blending with High Speed Diesel for transportation purposes in Andhra Pradesh State – 2021".

### REGISTRATION CERTIFICATE TO THE BIO DIESEL MANUFACTURERS, SUPPLIERS AND SELLERS

Registration Certificate No .

1. Subject to terms and conditions mentioned in this Registered Certificate Sri/Smt./M/s.______________ S/o. _______________ R/o ____________ is/are hereby authorised to maintain supply and sale of Bio Diesel to Retail outlets.

2. (a) The Manufacturer / Supplier / Seller shall carry on the aforesaid business at the following place.

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(b) Bio Diesel in which the aforesaid business is to be carried on shall not be stored at any place other than any of the godowns or places mentioned below:

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

3. (i) This Manufacturer / Supplier / Seller shall maintain a register of daily accounts of the Bio Diesel showing correctly:

a) the opening stocks on each day.
b) the quantities received on each day, showing the places from which and the source from which received.
c) the quantities sold during each day.
d) the closing stocks on each day.

(ii) The Manufacturer / Supplier / Seller shall keep all the records and books relating to the transactions of sale or storage so as to make them readily available to the Inspecting Officers to inspect.

(iii) The Manufacturer / Supplier / Seller shall retain a copy of the indent received by him from the Bio – Diesel Retailers for supply of Bio-Diesel, for a period of 3 years as from the date of indent. The dealer or the authorised agent on his behalf shall sign on the invoice in token of receipt of the product.

(iv) The Manufacturer shall sell Bio-diesel (B–100) only and not for any mixture thereof of whatever percentage.

(v) The Manufacturer / Supplier / Seller shall be displayed the Registration Certificate prominently at the business premises.

(vi) Biodiesel to be sold in pursuance of aforesaid Registered Certificate shall be indigenously produced and not imported.

(vii) Separate boards in English / Telugu shall be prominently displayed at the biodiesel retail outlet displaying the percentage of Biodiesel allowed to be blended with diesel in the customer's automobile tank.

(viii) The Manufacturer / Supplier / Seller shall maintain the material balance along with supplier details. The Manufacturer / Supplier / Seller tor shall make available the same at the retail outlet at all times for inspection by any authority authorized for the purpose either by the concerned State / UT Government and / or Central Government.

(ix) The Manufacturer / Supplier / Seller shall retain samples of at least last three supplies received by them from their suppliers for inspection and / or testing by any authority authorized for the purpose, as above.

(x) The Manufacturer / Supplier / Seller shall maintain a permanent record of each and every sale of biodiesel made by it in a register which would be updated on a daily basis and be available for inspection at all times.

(xi) The Manufacturer / Supplier / Seller shall sell only Biodiesel conforming to BIS Standards and not mixture of Biodiesel and Diesel or only Diesel,

4. This Certificate of registration shall not be transferred to any other person or by the person to whom it is issued and in case of change in the ownership by transfer, lease or otherwise, a fresh registration shall be applicable by the person who has acquired such ownership.

PLACE:

DATE:

Signature of the Officer issuing the Registration Certificate

**KONA SASIDHAR,**
*Ex-Offiicio Secretary to Government.*

# వినియోగదారు వ్యవహారాలు, ఆహార & పౌర సరఫరాల శాఖ

(సి.ఎస్.I)

సిపిఎఫ్ & సిఎస్ శాఖ - పౌరసరఫరాలు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడాననికి బయోడీజిల్ విక్రయం కోసం మార్గదర్శకాలు-2021 - ప్రకటన - ఉత్తరువులు - జారీచేయడమయింది.

*(జి.ఓ.ఎంఎస్.నెం.4, వినియోగదారు వ్యవహారాలు, ఆహార & పౌర సరఫరాల (సి.ఎస్.I) ఫిబ్రవరి నెల 8వ తేది, 2021.)*

## ప్రకటన

**2019**, ఏప్రిల్ **30**వ తేదీన ఎఫ్.నెం.పి-**13039** (**18**)/**1**/**2018**-సిసి(పి-**26825**) అనే కేంద్ర ప్రభుత్వ ప్రకటన ద్వారా "**2019** – రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడానికి బయోడీజిల్ విక్రయం కోసం" కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందించింది.

సదరు మార్గదర్శకాలలోని (**x**), (**xii**) ఖండాలతో పాటు పై మార్గదర్శకాలను అనుసరించి, రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడానికి బయోడీజిల్ విక్రయం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది మార్గదర్శకాలను ఇందుమూలంగా ప్రకటిస్తున్నది.

**1.** ఈ మార్గదర్శకాలను, "ఆంధ్రప్రదేశ్ రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడానికి బయోడీజిల్ విక్రయం కోసం మార్గదర్శకాలు - **2021**" అని పిలువనగును.

(ఎ) ఈ మార్గదర్శకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా వర్తింపు కావాలి.

(బి) ఈ మార్గదర్శకాలు గెజిట్‌లో ముద్రించిన తేదీ నుండి అమలులోకి వస్తాయి, కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వం తదుపరి ఉత్తర్వుల జారీ చేసే వరకు ఇవి అమలులో ఉంటాయి.

**2. బయోడీజిల్‌లో వ్యాపార నిర్వహణను అనుమతించేందుకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్.**

(ఎ) బయోడీజిల్ (బి-**100**) విక్రయం కోసం తయారీ, సరఫరా, విక్రయం / స్టోరేజి పర్మిట్‌కు మరియు ప్రత్యేకంగా బయోడీజిల్ రిటైల్ విక్రయం కోసం అవుట్‌లెట్ ద్వారా బయోడీజిల్ (బి-**100**) రిటైల్ విక్రయానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం కలెక్టరు (సిఎస్) / జాయింట్ కలెక్టరుకు దరఖాస్తు చేయాలి.

(బి) బయోడీజిల్ (బి-100) రిటైల్ విక్రయం కోసం ప్రత్యేకించి తయారీ యూనిట్ / సరఫరా పాయింట్ / నిల్వ పాయింట్ / లేదా రిటైల్ అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేసే జిల్లాకి చెందిన కలెక్టరు (సిఎస్) / జాయింట్ కలెక్టరు బయోడీజిల్ (బి-100) వ్యాపార నిర్వహణకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను జారీ చేయాలి.

**(ఎ) దరఖాస్తు ఫారం :-**

ఎ) రిటైల్ అవుట్‌లెట్ ఏర్పాటు చేసే ప్రాంతానికి సంబంధించిన జిల్లా కలెక్టరు (సిఎస్)కు (బి-100) బయోడీజిల్ రిటైల్ విక్రయం కోసం ప్రత్యేకించి (బి-100) బయోడీజిల్ రిటైల్ విక్రయం / రిటైల్ విక్రయం కోసం నిల్వచేయించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం జత చేసిన ఫారం-1లో దరఖాస్తు చేయాలి.

బి) జిల్లాలో బయోడీజిల్ (రిటైల్ విక్రయం మినహా) విక్రయం కోసం ఉత్పత్తి / తయారీ / సరఫరా / విక్రయం / నిల్వ కోసం సంబంధిత కలెక్టర్ (సిఎస్) కు బయోడీజిల్ తయారీదారులు / సరఫరాదారులు / విక్రయదారులు (రిటైల్ వర్తకులను మినహాయించి) జతచేసిన ఫారం-IIలో దరఖాస్తును సమర్పించాలి.

**(బి) బయోడీజిల్ రిటైల్ విక్రయం కోసం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఫారం.**

ఎ) ఎంత శాతం అనేదానితో సంబంధంలేకుండా అందుకు సంబంధించిన ఏదేని మిశ్రమానికి కేవలం బయోడీజిల్ (బి-100) రిటైల్ విక్రయం కోసం మాత్రమే లేదా రిటైల్ విక్రయం / నిల్వ కోసం ప్రత్యేకించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను జత చేసిన ఫారం-IIIలో కలెక్టరు (సిఎస్)/ జాయింట్ కలెక్టరు మంజూరు చేయాలి.

బి) రిటైల్ అవుట్‌లెట్ నెలకొని ఉన్న ప్రాంతంలోని సంబంధిత కేంద్ర / రాష్ట్ర / స్థానిక ప్రభుత్వం / అథారిటీలు మరియు అందులో పేర్కొన్న ఇతర సంబంధిత యంత్రాంగాల నుండి బయోడీజిల్ విక్రయం కోసం రిటైల్ అవుట్‌లెట్ ఏర్పాటు కోసం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అనుబంధం ప్రకారం రిజిస్ట్రేషన్ / ఆమోదాలు / నిరభ్యంతర ధృవపత్రాలకు లోబడి ఉండాలి.

సి) బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ నిర్వహించే స్థలంలో అందరికి కనబడేలా ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ప్రదర్శించాలి.

డి) పైన పేర్కొన్న అనుమతిని అనుసరించి విక్రయించే బయోడీజిల్‌ను స్వదేశంలోనే ఉత్పత్తి చేయాలి, దిగుమతి చేసుకోకూడదు.

ఇ) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రెన్యూవల్ అవసరం ఉండదు.

ఎఫ్) ఈ మార్గదర్శకాలలోని నిబంధనలను రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉన్నవారు ఉల్లంఘించకూడదు.

**(సి) బయోడీజిల్ తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులకు రిజిస్ట్రేషన్ ఫారం :-**

ఎ) జిల్లాలోని బయోడీజిల్ రిటైల్ విక్రయం కోసం రిటైల్ అవుట్‌లెట్‌కు బయోడీజిల్ సరఫరా కోసం బయోడీజిల్ తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులకు (రిటైల్ వర్తకులను మినహాయించి) IVవ ఫారంలో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కలెక్టరు (సిఎస్) జారీ చేయాలి.

బి) సంబంధిత కేంద్ర / రాష్ట్ర / స్థానిక ప్రభుత్వ / అథారిటీలు, అందులో పేర్కొన్న ఇతర సంబంధిత యంత్రాంగాల నుండి బయోడీజిల్ ఉత్పత్తి / తయారీ / సరఫరా / విక్రయం / విక్రయం కోసం నిల్వ (రిటైల్ విక్రయం మినహాయించి) కోసం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అనుబంధం ప్రకారం రిజిస్ట్రేషన్ / ఆమోదాలు / నిరభ్యంతర ధృవపత్రాలకు లోబడి ఉండాలి.

సి) బయోడీజిల్ వ్యాపారం చేసే ప్రాంతంలో అందరికి కనబడేలా ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ప్రదర్శించాలి.

డి) పైన పేర్కొన్న అనుమతిని అనుసరించి విక్రయించే బయోడీజిల్‌ను స్వదేశంలోనే ఉత్పత్తి చేయాలి, దిగుమతి చేసుకోకూడదు.

ఇ) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రెన్యూవల్ అవసరం ఉండదు.

ఎఫ్) ఈ మార్గదర్శకాలలోని నిబంధనలను రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉన్నవారు ఉల్లంఘించకూడదు.

**(డి) ఫీజు :**

కలెక్టరు (సిఎస్) వద్ద రిజిస్టరు చేయడానికి, కలెక్టరు (సిఎస్) నుండి రిజిస్ట్రేషను సర్టిఫికెట్‌ను పొందడానికి మోటార్ స్పిరిట్, హైస్పీడ్ డీజిల్‌లోని డీలర్లతో సమానంగా **1980**, ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాల (లైసెన్సింగ్ & రెగ్యులేషన్స్) ఉత్తర్వు క్రింద ఫారం-బి లైసెన్సుకు సమానంగా బయోడీజిల్ తయారీదారులు / సరఫరాదారులు / విక్రయదారులు మరియు బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్స్ ప్రొప్రైటర్స్ / యజమానులు ఫీజు చెల్లించాలి.

**3. నోటీస్ బోర్డు :-**

(ఎ) బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ వద్ద ఆంగ్లం / తెలుగులో విడివిడిగా అందరికి కనబడేలా బోర్డులను ప్రదర్శించాలి. వినియోగదారుని ఆటోమొబైల్ ట్యాంక్‌లో డీజిల్‌తో కలిపేందుకు అనుమతించిన బయోడీజిల్ శాతాన్ని నోటీస్ బోర్డులో పేర్కొనాలి. బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ వద్ద (నోటీస్ బోర్డు పైన) "నిర్దిష్ట శాతాన్ని మించిన శాతంతో బయోడీజిల్ వినియోగం ఇంజిన్ దెబ్బతినడానికి కారణం కావచ్చునని" స్పష్టమైన హెచ్చరికను ప్రదర్శించాలి.

(బి) పనివేళలు, సరఫరాదారుని పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ మరియు బయోడీజిల్ నాణ్యత వివరాలు, ప్రారంభ నిల్వ, రాబడులు, విక్రయాలు, ముగింపు నిల్వతోపాటుగా జిల్లా సరఫరా అధికారి, పౌర సరఫరాల శాఖ సహాయ సరఫరా అధికారి, రెవెన్యూ శాఖ తహసీల్దారు, లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ పేరు, మొబైల్ నెంబర్ల వివరాలను నోటీస్ బోర్డుపై పొందుపర్చాలి.

**4. శాంప్లింగ్ :-** ఏదేని అధీకృత అథారిటీ ద్వారా తనిఖీ / లేదా పరీక్ష కోసం, పైన పేర్కొన్నట్లుగా ఇందునిమిత్తం వారి సరఫరాదారుల నుండి వారు స్వీకరించిన కనీసం గత మూడు సరఫరాల శాంపిళ్లను బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ యజమాని / ఆపరేటర్ తమ వద్ద ఉంచుకోవాలి.

**5. రికార్డుల నిర్వహణ**

(ఎ) బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ యజమాని / ఆపరేటర్ ద్వారా విక్రయించిన ప్రతీ బయోడీజిల్ విక్రయాన్ని రిజిస్టరులో నమోదు చేసి ఒక శాశ్వత రికార్డుగా నిర్వహించాలి, లావాదేవీలు పూర్తయిన వెంటనే అప్‌డేట్ అయ్యేలా రిటైల్ అవుట్‌లెట్ యజమాని కంప్యూటరీకరించిన రికార్డులను కూడా నిర్వహించి, అన్నివేళలా తనిఖీల కోసం లభ్యంగా ఉంచాలి.

(బి) వాహనం నెంబరు, వినియోగదారుని పేరు / సంప్రదించే నెంబరుతోపాటుగా విక్రయించిన పరిమాణం, ఛార్జ్ చేసిన రేటు, విక్రయ తేదీ, సమయాన్ని స్పష్టంగా చూపిస్తూ ప్రతి విక్రయానికి బిల్లును (నకలు) జారీ చేయాలి. (ఒక ప్రతి వినియోగదారునకు, ఒకటి రిటైల్ అవుట్‌లెట్ రికార్డు కోసం).

**6. తనిఖీలు :-**

సరియైన పరిమాణం, నాణ్యతలో వినియోగదారునకు బయోడీజిల్ లభ్యంగా ఉండేలా, రవాణా ప్రయోజనాల కోసం ఒక స్వతంత్ర ఇంధనంగా విక్రయించకుండా చూసే విధంగా బయోడీజిల్ విక్రయించే రిటైల్ అవుట్‌లెట్‌ల తనిఖీలను చేపట్టడానికి ఈ క్రింది అథారిటీలకు సాధికారతను ఇవ్వడమయింది.

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పౌర సరఫరాల శాఖ సహాయ సరఫరా అధికారి / రెవెన్యూ శాఖ తహసీల్దారు హోదా కంటే తక్కువ కాని అధికారులందరూ.

(బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ హోదా కంటే తక్కువ కాని ప్రధాన పరిపాలన శాఖకు చెందిన నిఘా, అమలు శాఖ అధికారులందరూ.

(సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లీగల్ మెట్రాలజీ, జిల్లా ఇన్‌స్పెక్టర్ హోదా కంటే తక్కువ కాని లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులందరూ.

(డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న సేల్స్ ఆఫీసర్ హోదా కంటే తక్కువ కాని ఎవరేని పిఎస్‌యు ఆయిల్ కంపెనీ అధికారులు.

(ఇ) ప్రత్యేకించి ఇందునిమిత్తం పౌర సరఫరాల కమీషనరు / కలెక్టర్లు (సిఎస్) అధికారం ఇచ్చిన పౌర సరఫరాల శాఖ / రెవెన్యూ శాఖకు చెందిన ఎవరేని ఇతర గెజిటెడ్ అధికారి.

**7. బయోడీజిల్‌ను విక్రయించే పంప్‌ల కోసం నియమాలు :**

(ఎ) "బి" శ్రేణి పెట్రోలియం ఉత్పత్తి అయినట్టి హైస్పీడ్ డీజిల్‌తో కలపడం కోసం దీనిని ఉద్దేశించినందున బయోడీజిల్ విక్రయించే పంప్‌లకు "బి" శ్రేణి పెట్రోలియం ఉత్పత్తుల కోసం వర్తింపయ్యే అన్ని పరిమాణాలు, పాటించవలసిన భద్రత దూరం నియమాలు వర్తిస్తాయి.

(బి) బయోడీజిల్ విక్రయించే రిటైల్ అవుట్‌లెట్స్, తయారీ ప్లాంట్స్, బయోడీజిల్ నిల్వ, పంపిణీ నెట్‌వర్క్ అంశాలపై ఆయిల్ పరిశ్రమ మొబైల్ ల్యాబోరేటరీలకు అధికార పరిధి కూడా ఉంటుంది.

**8. ఈ మార్గదర్శకాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నిబంధనల విషయంలో షరతుల ఉల్లంఘన :-**

(ఎ) రిటైల్ అవుట్‌లెట్ యజమానికి, రిజిస్ట్రేషన్ ధృవపత్రం హక్కుదారునకు అవకాశం వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లోని షరతులను, ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు ఈ మార్గదర్శకాల క్రింద మంజూరైన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కలెక్టరు (సిఎస్) రద్దు / సస్పెండ్ చేయవచ్చును.

(బి) పై అంశాల కార్యాచరణ పెండింగ్‌లో ఉంటే కలెక్టరు (సిఎస్) రిజిస్ట్రేషన్ ధృవపత్రం తాత్కాలిక సస్పెన్షన్‌కు ఆదేశించవచ్చును.

(సి) ఎంఎస్ (పెట్రోల్), హెచ్ఎస్‌డి (హైస్పీడ్ డీజిల్) విక్రయించే రిటైల్ అవుట్‌లెట్స్ కోసం పిఎస్‌యు ఆయిల్ కంపెనీల మార్కెటింగ్ క్రమశిక్షణ మార్గదర్శకాల (ఎండిజి) సారూప్యతపై పరిపాలక చర్యను కూడా కలెక్టరు (సిఎస్) తీసుకోవాలి.

**9. అప్పీలు :-**

(ఎ) ఎవరేని వ్యక్తి పైన పేర్కొన్న నెంబర్ (7) మార్గదర్శకంలో జారీ చేసిన కలెక్టరు (సిఎస్) ఉత్తర్వుల వల్ల లేదా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు అభ్యర్ధనను తిరస్కరించినందు వల్ల నష్టపోయినట్లయితే ఆయన / ఆమె ఉత్తర్వు అందిన తేదీ నుండి 30 రోజుల లోపు పౌర సరఫరాల కమీషనరుకు అప్పీలు చేసుకోవచ్చును.

(బి) దరఖాస్తుదారునికి తగిన అవకాశాన్నిస్తూ, అప్పీలు దాఖలైన తేదీ నుండి వీలైనంత త్వరగా, 3 నెలలకు మించకుండా అప్పిలేటు అధికారి అప్పీలును పరిష్కరించాలి. అప్పిలేటు అధికారి, అప్పీలులో చేసిన ఉత్తర్వులను అనురూపంగా, మార్పుచేస్తూ, రద్దుచేస్తూ అతను / ఆమె సముచితమని భావించినట్టి ఉత్తరువులను జారీచేయాలి.

(సి) అప్పీలు పరిష్కారం పెండింగులో ఉండగా అప్పిలేటు అధికారి దాఖలు చేయబడిన అప్పీలు పరిష్కరించబడే వరకు ఏ ఉత్తరువుపై అప్పీలు చేయబడిందో, అట్టి ఉత్తరువులు అమలు కాకుండా ఆదేశించవచ్చును.

**కోన శశిధర్,**
*పదవీరీత్యా ప్రభుత్వ కార్యదర్శి.*

**అనుబంధం : రిజిస్ట్రేషను / ఆమోదాలు / కావలసిన ఎన్ఓసిలు.**

1. జిల్లా మెజిస్ట్రేటు / జిల్లా కమీషనరు ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల రిటైల్ అవుట్‌లెట్ల కోసం చేస్తున్న అవే మార్గదర్శకాలపై.
2. అవసరమయిన విధంగా పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పిఇఎస్ఓ) లైసెన్సు.
3. జాతీయ / రాష్ట్ర ప్రధాన రహదారి ప్రాధికార సంస్థలు.
4. సంబంధిత రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంత తూనికలు మరియు కొలతల శాఖ.
5. జిల్లా పరిపాలన యంత్రాంగం నుండి వాణిజ్య భూమి భూ వినియోగ ధృవపత్రం.
6. జిఎస్‌టి నమోదు.
7. అగ్నిమాపక శాఖ.
8. దుకాణాలు మరియు సంస్థల చట్టం.
9. సంబంధిత రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంత కాలుష్య నియంత్రణ మండలి నుండి పర్యావరణ ధృవపత్రం.

**ఫారం –I**

**మార్గదర్శకాల సంఖ్య -2 (ఎ) (ఎ)**

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడానికి బయోడీజిల్ విక్రయం కోసం మార్గదర్శకాలు – 2021".

బయోడీజిల్ (బి-100) విక్రయానికి కొనుగోలు / విక్రయం / నిల్వకు రిటైల్ వ్యాపారులకు రిజిస్ట్రేషను ధృవపత్ర మంజూరుకు దరఖాస్తు.

**(రిటైల్ విక్రయానికి మాత్రమే)**

1. దరఖాస్తుదారుని పేరు :
2. దరఖాస్తుదారుని వృత్తి :
3. దరఖాస్తుదారు నివాస చిరునామా :
4. వ్యాపారం చిరునామా :
   ఇంటి నెంబరు :
   మొహల్లా : పట్టణం లేదా గ్రామం.
5. ప్రస్తుత సంవత్సర కాలంలో నిర్వహించాలనుకొంటున్న బయోడీజిల్ పరిమాణం.
6. దరఖాస్తు చేసిన సంవత్సరానికి ముందు రెండు సంవత్సరాలలో చెల్లించిన ఆదాయపు పన్ను. (విడిగా సూచించాలి)
   (i)
   (ii)
7. నేను రిజిస్ట్రేషన్ ధృవపత్ర షరతులను ఫారం-3లో జాగ్రత్తగా చదివాను మరియు వాటికి కట్టుబడి ఉండటానికి అంగీకరిస్తున్నాను.
8. (ఎ) ఈ జిల్లాలో అటువంటి రిజిస్ట్రేషను ధృవపత్రానికి నేను ఇదివరకు దరఖాస్తు చేసి ఉండలేదు.
   (బి) బయోడీజిల్ కొరకు ఈ జిల్లాలో అటువంటి రిజిస్ట్రేషన్ ధృవపత్రానికి దరఖాస్తు చేసాను మరియు -------------న మంజూరు చేయబడలేదు.
9. చలానా నెం. & తేది.
10. బయోడీజిల్ సరఫరాదారుని పేరు మరియు చిరునామా.
11. సరఫదాదారు / తయారీదారు పొందిన అనుమతి / ఆమోదం నకలు.

స్థలం :

తేదీ : దరఖాస్తుదారుని సంతకం.

## ఫారం –II

## మార్గదర్శకాల సంఖ్య - 2 (ఎ) (బి)

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడానికి బయోడీజిల్ విక్రయం కోసం మార్గదర్శకాలు – 2021".

బయోడీజిల్ వ్యాపారానికి తయారీదారులు / సరఫరాదారులు / విక్రయదారులు (రిటైల్ వ్యాపారులు కాకుండా) రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తు.

1. దరఖాస్తుదారుని పేరు మరియు చిరునామా.
2. ప్రస్తుత వృత్తి.
3. వ్యాపారాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్న చిరునామా :
   (ఇం.నెం. మొహల్లా పట్టణం / గ్రామం, మండలం)
4. బయోడీజిల్ తయారీ యూనిట్లు / నిల్వ పాయింట్ల వివరాలు.
5. బయోడీజిల్ వ్యాపారంలో దరఖాస్తుదారు ఎంతకాలం నుండి ఉన్నారు.
6. గడచిన 3 సంవత్సరాలలో వార్షికంగా నిర్వహించబడిన బయోడీజిల్ పరిమాణం.
7. ప్రస్తుత సంవత్సరంలో నిర్వహించబడే బయోడీజిల్ పరిమాణం.
8. దరఖాస్తు చేసిన సంవత్సరానికి ముందు రెండు సంవత్సరాలలో చెల్లించిన ఆదాయం – పన్ను (వేరు వేరుగా సూచించాలి) :
   (i)
   (ii)
9. దరఖాస్తు చేసిన తేదీనాటికి దరఖాస్తుదారుని స్వాధీనంలో ఉన్న బయోడీజిల్ పరిమాణం :
10. పైన పేర్కొన్న బయోడీజిల్ పరిమాణాలు ఈ రోజు వరకు నా స్వాధీనంలో ఉన్నాయని మరియు వాటికి ఎదురుగా పేర్కొన్న ప్రదేశాలలో ఉంచడమయిందని నేను ప్రకటిస్తున్నాను.
11. ఫారం "IV" లో ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ యొక్క షరతులను నేను జాగ్రత్తగా చదివాను మరియు వాటికి కట్టుబడి ఉండటానికి నేను అంగీకరిస్తున్నాను.
12. (ఎ) నేను గతంలో ఈ జిల్లాలో అటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయలేదు.
    (బి) నేను బయోడీజిల్ కోసం ఈ జిల్లాలో అటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసాను మరియు ----------------------------న మంజూరు కాలేదు.

13. బయోడీజిల్ వ్యాపారాన్ని నిర్వహించడానికి కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు / స్థానిక సంస్థలు మంజూరు చేసిన అనుమతి & ఆమోద ప్రతులను జతపరచడమయింది.

14. చలానా నెం. & తేది.

ఈ ఉత్తర్వుకు అనుబంధంగా ఉన్న ఫారం-IV లో ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ యొక్క షరతులను నేను జాగ్రత్తగా చదివాను వాటికి కట్టుబడి ఉండటానికి నేను అంగీకరిస్తున్నాను.

స్థలం :

తేది :

దరఖాస్తుదారుని సంతకం.

**ఫారం –III**

**మార్గదర్శకాల సంఖ్య -2 (బి)**

“ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడానికి బయోడీజిల్ విక్రయం కోసం మార్గదర్శకాలు – 2021”.

బయోడీజిల్ (బి-100) రిటైల్ విక్రయం కోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్.

ఆర్.సి.నెం.

1. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లో పేర్కొన్న నియమ, నిబంధనలకు లోబడి, బయోడీజిల్ అవుట్‌లెట్ యొక్క రిటైల్ విక్రయానికి రిటైల్ అవుట్‌లెట్ నిర్వాహకునిగా ఏర్పాటు చేయడానికి ---------------- నివాసితులైన ---------------- కుమారుడు/కుమార్తె అయిన శ్రీ/శ్రీమతి/కుమారి ----------------------కు ఇందుమూలంగా అధికారాన్ని ఇవ్వడమయింది.

2. (ఎ) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌పై పైన పేర్కొన్న వ్యాపారాన్ని ఈ క్రింది ప్రదేశంలో నిర్వహించాలి ----

--------------------------------------------------------------------------------

(బి) పైన పేర్కొన్నట్టి వ్యాపారంలో నిర్వహించాల్సిన బయోడీజిల్‌ను క్రింద పేర్కొన్న ఏదైనా గోడౌన్లు లేదా ప్రదేశాలలో తప్ప వేరే ప్రదేశంలో నిల్వ ఉంచకూడదు :

--------------------------------------------------------------------------------

3. (i) ఈ రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు, ప్రభుత్వం ప్రత్యేకంగా మినహాయించినప్పుడు తప్ప, సరిగ్గా చూపించే బయోడీజిల్ యొక్క రోజువారీ ఖాతాల రిజిస్టర్‌ను నిర్వహించాలి :

ఎ) ప్రతిరోజు ప్రారంభ నిల్వలు.

బి) ఏ ప్రదేశాల నుండి మరియు ఏ వనరు నుండి అందినవో చూపుతూ ప్రతిరోజు అందిన పరిమాణాలు.

సి) ప్రతిరోజు విక్రయించిన పరిమాణాలు.

డి) ప్రతిరోజు ముగింపు నిల్వలు.

(ii) రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు కొనుగోలు, విక్రయం లేదా నిల్వల యొక్క లావాదేవీలకు సంబంధించిన అన్ని రికార్డులు మరియు పుస్తకాలన్నింటినీ తనిఖీ చేయడానికి తనిఖీ అధికారులకు వాటిని సిద్ధంచేసి అందుబాటులో ఉంచేందుకు వీలుగా షరతులు 2 లో పేర్కొన్న వ్యాపార ప్రాంగణంలో వాటిని ఉంచాలి.

(iii) ఇండెంట్ తేదీ నుండి 3 సంవత్సరాల కాలంపాటు బయోడీజిల్ సరఫరా కోసం బయో-డీజిల్ రిటైలర్ల నుండి అందిన ఇండెంట్ ప్రతినొకదానిని రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు తన వద్ద ఉంచుకోవాలి. ప్రొడక్టు అందినట్లు గుర్తుగా ఇన్వాయిస్‌పై డీలరు లేదా అతని తరపున అధీకృత ఏజెంటు సంతకం చేయాలి.

(iv) రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు బయోడీజిల్ (బి-100) ను మాత్రమే విక్రయించాలి మరియు దానికి సంబంధించి ఎంత శాతం అనేదానితో సంబంధం లేకుండా ఏదేని మిశ్రమాన్నైనా విక్రయించరాదు.

(v) రిటైల్ అవుట్‌లెట్ ఉన్నట్టి మరియు అందులో పేర్కొన్న ఇతర సంబంధిత యంత్రాంగాలు ఆయా కేంద్ర / రాష్ట్ర / యు.టి / స్థానిక ప్రభుత్వం / అధికారుల నుండి అనుబంధం ప్రకారం రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు రిజిస్ట్రేషను / ఆమోదాలు / నిరభ్యంతర ధృవపత్రాలను సమర్పించాలి.

4. బయోడీజిల్ విక్రయ కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ ధృవపత్రాన్ని ప్రముఖంగా ప్రదర్శించాలి.

5. పైన పేర్కొన్న రిజిస్ట్రేషన్ ధృవపత్రాన్ని అనుసరించి విక్రయించాల్సిన బయోడీజిల్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయాలి. దిగుమతి చేసుకోరాదు.

6. వినియోగదారు యొక్క ఆటోమొబైల్ ట్యాంక్‌లో డీజిల్‌తో కలపడానికి అనుమతించిన బయోడీజిల్ శాతాన్ని చూపుతున్న బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ వద్ద ఇంగ్లీష్ & తెలుగులో ప్రత్యేక బోర్డులను ప్రముఖంగా ప్రదర్శించాలి.

7. అలాగే నిర్దేశించిన శాతానికి మించిన శాతంతో బయోడీజిల్‌ను వినియోగించడం ఇంజిన్‌కు నష్టాన్ని కలిగిస్తుందని బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ (పై బోర్డులో) లో స్పష్టమైన హెచ్చరికను ప్రదర్శించాలి.

8. సరఫరాదారుని వివరాలతో పాటు సామాగ్రి నిల్వను రిజిస్ట్రేషను ధృవపత్రందారు నిర్వహించాలి.

9. బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ యజమాని / నిర్వాహకుడు, సంబంధిత రాష్ట్ర / యు.టి ప్రభుత్వం మరియు / లేదా కేంద్రం ప్రభుత్వంలలో దేని ద్వారా అయిన అధికారం పొందిన ఎవరేని అధికారి తనిఖీ చేసే నిమిత్తం అన్ని సమయాలలో రిటైల్ అవుట్‌లెట్ వద్ద దానిని అందుబాటులో ఉంచాలి.

10. పైన పేర్కొన్న విధంగా, అధికారం పొందిన ఎవరైనా అధికారి తనిఖీ చేయడం మరియు / లేదా పరీక్ష చేసే నిమిత్తం వారి సరఫరాదారుల నుండి వారు అందుకున్న కనీసం చివరి మూడు సరఫరాల నమూనాలను అలాగే ఉంచాలి.

11. బయోడీజిల్ యొక్క ప్రతి విక్రయాన్ని శాశ్వత నమోదును చేస్తూ ఒక రిజిస్టర్‌ను రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు నిర్వహించాలి. దానిని రోజువారీగా తాజాపర్చి అన్ని సమయాలలో తనిఖీ కోసం అందుబాటులో ఉంచాలి, బయోడీజిల్‌ను విక్రయించిన పరిమాణం, ఛార్జ్‌డ్ రేటు మరియు తేదీ, విక్రయం, సమయం వంటి వివరాలను ఇస్తూ వాహనం సంఖ్య మరియు వినియోగదారుని పేరు / సంప్రదింపు సంఖ్యను స్పష్టంగా చూపుతూ ప్రతి విక్రయానికి బిల్లును (నకలు) జారీ చేయడం తప్పనిసరి (కష్టమర్ కోసం ఒక ప్రతి మరియు రిటైల్ అవుట్‌లెట్ రికార్డు కోసం ఒక ప్రతి).

12. అందువల్ల బయోడీజిల్ బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే ఉండాలి, బయోడీజిల్ మరియు డీజిల్ మిశ్రమంగా గానీ లేదా డీజిల్ మాత్రమే గానీ విక్రయించరాదు.

13. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ఎవరేని ఇతర వ్యక్తికి లేదా దానిని జారీ చేయబడిన వ్యక్తిచే ఇతరులకు బదిలీ చేయరాదు మరియు బదిలీ, లీజు లేదా ఇతరత్రా యాజమాన్యంలో మార్పు ఉన్న సందర్భంలో, అట్టి యాజమాన్యం పొందిన వ్యక్తికి తాజా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వర్తింపచేయాలి.

స్థలం :

తేదీ :

రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేయు అధికారి సంతకం.

**ఫారం —IV**

**మార్గదర్శకాల సంఖ్య -2 (సి)**

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రవాణా ప్రయోజనాల కోసం హైస్పీడ్ డీజిల్‌తో కలపడానికి బయోడీజిల్ విక్రయం కోసం మార్గదర్శకాలు – 2021".

బయోడీజిల్ తయారీదారులు, సరఫరాదారులు మరియు విక్రయందారులకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్.

**రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నెం.**

1. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లో పేర్కొన్న నియమ, నిబంధనలకు లోబడి, రిటైల్ అవుట్‌లెట్‌లకు బయోడీజిల్ సరఫరా మరియు విక్రయాన్ని నిర్వహించడానికి ---------------- నివాసితులైన ----------- కుమారుడు / కుమార్తె అయిన శ్రీ / శ్రీమతి / కుమారి ----------------------కు ఇందుమూలంగా అధికారాన్ని ఇవ్వడమయింది.

2. (ఎ) తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు పైన పేర్కొన్న వ్యాపారాన్ని ఈ క్రింది పేర్కొన్న ప్రదేశంలో నిర్వహించాలి --------------------------------------------------------------------

   ----------------------------------------------------------------------------------------------------

   (బి) పైన పేర్కొన్నట్టి వ్యాపారంలో నిర్వహించాల్సిన బయోడీజిల్‌ను క్రింద పేర్కొన్న ఏదైనా గోడౌన్లు లేదా ప్రదేశాలలో తప్ప వేరే ప్రదేశంలో నిల్వ ఉంచకూడదు :

   ----------------------------------------------------------------------------------------------------

3. (i) ఈ తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు సరిగ్గా చూపించే బయోడీజిల్ యొక్క రోజువారీ ఖాతాల రిజిస్టర్‌ను నిర్వహించాలి :

   ఎ) ప్రతిరోజు ప్రారంభ నిల్వలు.

   బి) ఏ ప్రదేశాల నుండి మరియు ఏ వనరు నుండి అందినవో చూపుతూ ప్రతిరోజు అందిన పరిమాణాలు.

   సి) ప్రతిరోజు విక్రయించిన పరిమాణాలు.

   డి) ప్రతిరోజు ముగింపు నిల్వలు.

(ii) రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు కొనుగోలు, విక్రయం లేదా నిల్వల యొక్క లావాదేవీలకు సంబంధించిన అన్ని రికార్డులు మరియు పుస్తకాలన్నింటినీ తనిఖీ చేయడానికి తనిఖీ అధికారులకు వాటిని సిద్ధంచేసి అందుబాటులో ఉండేలా ఉంచాలి.

(iii) ఇండెంట్ తేదీ నుండి 3 సంవత్సరాల కాలంపాటు బయోడీజిల్ సరఫరా కోసం బయో-డీజిల్ రిటైలర్ల నుండి అందిన ఇండెంట్ ప్రతినొకదానిని తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు తన వద్ద ఉంచుకోవాలి. ప్రొడక్టు అందినట్లు గుర్తుగా ఇన్వాయిస్‌పై డీలరు లేదా అతని తరపున అధీకృత ఏజెంటు సంతకం చేయాలి.

(iv) రిజిస్ట్రేషన్ ధృవపత్రందారు బయోడీజిల్ (బి-100) ను మాత్రమే విక్రయించాలి మరియు ఎంత శాతంలోనైనా అందుకు సంబంధించిన ఎటువంటి మిశ్రమాన్నైనా విక్రయించకూడదు.

(v) తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు వ్యాపార ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ ధృవపత్రాన్ని ప్రముఖంగా ప్రదర్శించాలి.

(vi) పైన పేర్కొన్న రిజిస్ట్రేషన్ ధృవపత్రాన్ని అనుసరించి విక్రయించాల్సిన బయోడీజిల్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయాలి. దిగుమతి చేసుకోరాదు.

(vii) వినియోగదారు యొక్క ఆటోమొబైల్ ట్యాంక్‌లో డీజిల్‌తో కలపడానికి అనుమతించిన బయోడీజిల్ శాతాన్ని చూపుతున్న బయోడీజిల్ రిటైల్ అవుట్‌లెట్ వద్ద ఇంగ్లీష్ & తెలుగులో ప్రత్యేక బోర్డులను ప్రముఖంగా ప్రదర్శించాలి.

(viii) తయారీదారు / సరఫరాదారు / విక్రయందారులు సరఫరాదారు వివరాలతోపాటు సామాగ్రి మిగులును కూడా నిర్వహించాలి. తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు సంబంధిత రాష్ట్ర / యు.టి ప్రభుత్వం మరియు / లేదా కేంద్ర ప్రభుత్వంలలో దేని ద్వారా అయిన అధికారం పొందిన ఎవరేని అధికారి తనిఖీ చేసే నిమిత్తం అన్ని సమయాలలో రిటైల్ అవుట్‌లెట్ వద్ద దానిని అందుబాటులో ఉంచాలి.

(ix) పైన పేర్కొన్న విధంగా, అధికారం పొందిన ఎవరైనా అధికారి తనిఖీ చేయడం మరియు / లేదా పరీక్ష చేసే నిమిత్తం వారి సరఫరాదారుల నుండి వారు అందుకున్న కనీసం చివరి మూడు సరఫరాల నమూనాలను తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు అలాగే ఉంచాలి.

(x) బయోడీజిల్ యొక్క ప్రతి విక్రయాన్ని శాశ్వత నమోదును చేస్తూ ఒక రిజిస్టర్‌ను తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు నిర్వహించాలి. దానిని రోజువారీగా అప్‌డేట్ చేసి అన్ని సమయాలలో తనిఖీ కోసం అందుబాటులో ఉంచాలి.

(xi) తయారీదారు / సరఫరాదారు / విక్రయందారు బయోడీజిల్‌ను బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలి, బయోడీజిల్ మరియు డీజిల్ మిశ్రమంగా గానీ లేదా డీజిల్ మాత్రమేగానీ విక్రయించరాదు.

4. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ఎవరేని ఇతర వ్యక్తికి లేదా దానిని జారీ చేయబడిన వ్యక్తిచే ఇతరులకు బదిలీ చేయరాదు మరియు బదిలీ, లీజు లేదా ఇతరత్రా యాజమాన్యంలో మార్పు ఉన్న సందర్భంలో, అట్టి యాజమాన్యం పొందిన వ్యక్తికి తాజా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వర్తింపచేయాలి.

స్థలం :

తేదీ :

**రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేయు అధికారి సంతకం.**

**కోన శశిధర్,**

*పదవీరీత్యా ప్రభుత్వ కార్యదర్శి.*

---x---